# కాంగ్రెస్‌ను నమ్మితే కారు చీకట్లే

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల్లో ప్రచారం



చిట్యాల: వెలిమినేడు రోడ్డుషోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్

చిట్యాల, నవంబర్ 13 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే 3గంటల కరెంట్, రైతుబంధు, రైతు బీమా పథకాలు రద్దుచేసి రైతుల జీవితాల్లో కారుచీకట్లు నింపుతారని బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.మండలంలోని వెలిమినేడు లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మరిన్ని పథకాలు అమలు కావాలంటే మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే గెలపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ నమ్ముకుంటే అమ్ముకున్నట్లేనని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థిని గతంలో ఆదరిస్తే ఏమి చేశాడో చెప్పాల్సిన అవసరం లేదని, నియోజకవర్గంలో ఆయన అరాచకాలు అన్ని ఇన్నీ కాదని మరోసారి గెలిపిస్తే ఏమి జరుగుతుందో ప్రజలే ఆలోచించుకోవాలని అన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే నన్ను గెలిపిస్తే ఐదేళ్లలో నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేసింది కళ్ల ముందే కనిపిస్తుందని, నియెజకవర్గ అభివృద్ధి కోసమే తాను పార్టీ మారిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఎలా ఉం టుందో పదేండ్లలో చూపించిన ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీకే ప్రజలందరూ ఓటు వేయాలని అన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కొలను సునీత, జడ్పీటీసీ సుంకరి ధనమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రుద్రారపు భిక్షపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఆవుల అయిలయ్య, కల్లూరి మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ శేపూరి రవీందర్, వెలిమి నేడు ఉపసర్పంచ్ మచ్చేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అరూరి శ్రీశైలం, మాజీ సర్పంచు మద్దెల మల్లయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలి

నార్కట్‌పల్లి : సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అందరికీ సంక్షేమ ఫలాలు అందలంటే మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని నార్కట్‌పల్లి, షాపల్లి, బెండల్ పహడ్, పల్లె పహడ్, బాజకుంట గ్రామాల్లో ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అక్కడి ప్రజలు నుదుటిపై కుంకుమ దిద్ది డప్పు చప్పుళ్లతో కోలాటాల మధ్య చిరుమర్తికి స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నార్కట్‌పల్లి మండలాన్ని అన్ని రంగానల్లో అభివృద్ధి చేశానని రూ. 16 కోట్లతో నార్కట్‌పల్లి పట్టణం మోడల్ సిటీగా త్వరలో తయారవుతుందని తెలిపారు. రోడ్డు విస్తరణ సెంట్రల్ డివైడర్ ఏర్పాటుతో పట్టణం రూపుదిద్దుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ హామీలను నమ్మితే కర్ణాటక ప్రజలు నష్ట పోయినట్లే నష్ట పోవాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోకుండా ఆలోచించి అభివృద్ధి, సంక్షేమం సుస్థిరంగా కొనసాగించే బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ యానాల అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణాధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, దోసపాటి విష్ణు, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, మేకల రాజిరెడ్డి, కల్మెకొలను లక్ష్మమ్మ, చిర్రబోయిన సావిత్రి కుమార స్వామి, కనుకు అంజయ్య, సర్పంచ్ కర్నాటి ఉపేందర్, సతీశ్ రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి : రోడ్డుషోకు హాజరైన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు

# బీఆర్ఎస్‌లో చేరికలు

నార్కట్‌పల్లి : మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన 100 మంది యువజన కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



కట్టంగూర్ : దుగినవెల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

### 50 రజక కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన సుమారు 50 రజక కుటుంబాలు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రజక సంఘం అధ్యక్షుడు రాచూరి శ్రీను, ఉపాధ్యక్షుడు రాచూరి రవి, నాయకులు పెండ్యాల ఉపేందర్, పగిళ్ల యాదగిరి, మునుగోటి నవీన్, మునుగోటి సైదులు, పగిళ్ల అంజయ్య, రాచూరి లింగయ్య, రాచూరి వెంకటయ్య, పగిళ్ల నాగయ్య, దేవరకొండ అంజయ్య, రాచూరి ముత్యాలు, రాచూరి చిన్న అంజయ్య, పెండ్యాల వెంకన్న, రాచూరి విశాఖ, రాచూరి జానకమ్మ, మునుగోటి సైదమ్మ, పగిళ్ల శైలజ, పెండ్యాల మయూరి, రాచూరి నాగలక్ష్మి పగిళ్ల మౌనిక, రాచూరి కోటమ్మ, రాచూరి సోమ లింగమ్మ, పెండ్యాల ఉపేంద్ర ఉన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ నుంచి 50 మంది..

కట్టంగూర్ : మండలంలోని దుగినవెల్లి గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులతో పాటు కట్టంగూర్ పంచాయతీ పరిధిలోని మీరాసాహెబ్‌గూడెంలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో సుధాకర్, వి.రాజు, మహేశ్, అరుణ్, సురేశ్, చందు, సునీల్, నితీశ్, శివాజీ, గోపికృష్ణ, నరేంద్ర, నాని. చింటు, పర్నె సైదిరెడ్డి, పర్నె వెంకట్‌రెడ్డి, చింతల నాగిరెడ్డి, అంజిరెడ్డి, గుండు శ్రీను ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నాయకులు వనం దుర్గయ్య, మాజీ సర్పంచ్ పులకరం లింగస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ కట్టా జానకిరెడ్డి పాల్గొన్నారు.

చిట్యాల: చిట్యాల పట్టణానికి చెందిన దాదాపు 50 మంది యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 1వ వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిట్ట దశరథ, చేగూరి మహేశ్, బందెల స్వామి, చేగూరి సురేశ్, జోగు నర్సింహ, వంగాల మల్లేశ్, జోగు విజయ్, మేడి దుర్గేశ్ బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు.

కేతేపల్లి : మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన పరువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సోమవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నారగోని ఉపేందర్, చింత నర్సింహ, రాగ ముత్తయ్య, చందుపట్ల లాజర్, చందుపట్ల ఏసోబ్, షేక్ జానీమియా, చింతపల్లి అశోక్, లింగం రమేశ్, గాజుల వంశీ, భరత్, ప్రవీణ్, నిఖిల్ తేజ, చింటు ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ జానకీరాములు, ఉప సర్పంచ్ తండు రాములు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రాచకొండ సైదులు, దాసరి లింగయ్య, దాసరి సుధాకర్, యూసఫ్‌అలీ, సునీత పాల్గొన్నారు.

# నకిరేకల్ 2 నామినేషన్లు తిరస్కరణ

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్

నకిరేకల్, నవంబర్ 13 : నకిరేకల్ నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి మొత్తం 33 మంది అభ్యర్థులు 55 సెట్లు నామినేషన్ దాఖలు కాగా స్క్రూటీన్‌లో రెండు నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్ఓ కార్యాలయలలో సోమవారం నామినేషన్ల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థులు బలుగూరి అంజయ్య, అవిరెండ్ల వేణు నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు పేర్కొన్నారు. పత్రానల్లో సరైనా వివరాలు నమోదు చేయకపోవడంతో తిరస్కరణకు గురైనట్లు ఆర్ఓ తెలిపారు. 31 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, కాగా ఈ నెల 15వ తేదీ 3 గంటల వరకూ ఉపసంహరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎన్నికల పరిశీలకులు సుబ్రహ్మణ్యం ఐఎఎస్, ఏఆర్ఓలు గుగులోతు ప్రసాద్‌నాయక్, దశరథ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# గాదరి కిశోర్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి



శాలిగౌరారం : తిరుమలరాయినిగూడెంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

శాలిగౌరారం, నవంబర్ 13: తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేసి గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిరుమలరాయినిగూడెంలో ఆదివారం రాత్రి బీఆర్ఎస్ గ్రామస్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కిశోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రతి ఒక్కరిని అభ్యర్థించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు. సమావేశంలో సర్పంచ్ గౌర వీరయ్య, కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ యూసూబ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల సత్తయ్య, పడాల అంతయ్య, మాజీ ఎంపీటీసీ వడ్లకొండ భిక్షం, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వాడపల్లి శంకర్, గంధశిరి వెంకన్న, రాజు, కూరం వెంకన్న, జగన్, రాకేశ్, సురేశ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తికి మద్దతుగా బీఆర్ఎస్ ప్రచారం



కట్టంగూర్‌లో ప్రచారం చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ బలరాములు, బీఆర్ఎస్ నాయకులు

కట్టంగూర్, నవంబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మరోసారి బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, కట్టంగూర్ ఎన్నికల ఇన్‌చార్జి పెద్ది బాలనర్సయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు బొల్లెద్దు యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు చౌగోని జనార్దన్, నాయకులు మేకల రమేశ్, రెడ్డిపల్లి మనోహర్, నోముల వెంకటేశ్వర్లు, శ్రీపాద రామకృష్ణ, అంతటి శ్రీనివాస్, కట్ట జానకిరెడ్డి, మేకల శివకుమార్, దాసరి ప్రవీణ్ పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

కేతేపల్లి, నవంబర్ 13: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పెద్ద ఎత్తున ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు జరుగుతున్నాయని నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్‌కు చెందిన 100 మంది సోమవారం ప్రదీప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు.ఈ సందర్భంగా వారికి గులాబీ పార్టీ కండువాలు కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు కూడా చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ చేసి చూపించారని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో చిన్నప్ప, కాసాని చంద్రయ్య, కె.మల్లయ్య, కె.సౌడయ్య, జె.సౌడయ్య, మహేశ్, లింగయ్య, గణేశ్, నాగరాజు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్నయాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, నాయకులు బయ్య అంజయ్యయాదవ్, సైదులుయాదవ్ ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి